www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 23 డిసెంబర్ 2023

సంక్రాంతి పండగకు ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సంక్రాంతి పండుగ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే 20 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్టు సామర్లకోట రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్ తెలిపారు. పండగ సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే వారి కోసం పలు మార్గాల్లో ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ ఏర్పాటు చేసిందన్నారు. కాచిగూడ-కాకినాడ టౌన్, హైదరాబాద్-తిరుపతి మార్గాల్లో ఈ రైళ్లు నడవనున్నాయన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 26వ తేదీ వరకు వివిధ తేదీల్లో ఈ రైళ్లు రాకపోకలు సాగుతాయన్నారు. ఈ ప్రత్యేక రైళ్లన్నింటిలోనూ మొదటి ఎసి, రెండో ఎసి, మూడో ఎసి, స్లీపర్, జనరల్ బోగీలు ంటాయన్నారు. ఈ సదుపాయాలను ప్రయాణీకులు వినియోగించు కావాలని ఆయన తెలిపారు.

వణికిస్తున్న చలి పులి

- కమ్ముతున్న పొగమంచు
- భారీగా తగ్గిన ఉష్ణోగ్రతలు
- అనారోగ్యాల బారిన జనం

సామర్లకోట-కాకినాడ రోడ్డులో మంచు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

జిల్లాపై చలి పులి పంజా విసురుతోంది. ఉదయం ఎనిమిది గంటలు దాటినా ప్రజలు బయటకు రావడానికి ధైర్యం చేయలేకపోతున్నారు. పొగమంచు పూర్తిగా కమ్ముతోంది. దానికి తోడు చల్లని గాలులు వీస్తుండడంతో ఎముకలు కొరికే చలి ప్రజల్ని వణికిస్తోంది. గతేడాది ఇదే రోజుల్లో రాత్రి వేళల్లో 22 నుంచి 23 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవగా ఇప్పుడు 20 నుంచి 19 డిగ్రీలకు పడిపోతున్నాయి. గురువారం 19 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో కూడా ఇదే కొనసాగే అవకాశం కనిపిస్తోంది. దీంతో బయటకు రావాలంటే పిల్లలు, వృద్ధులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం అనారోగ్య సమస్యలు ఎక్కువగా బయట పడుతున్నాయి.

పొగ మంచుతో ఇబ్బందులు

చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో పాటు పొగమంచు కురుస్తుండటంతో తెల్లవారుజాము నుంచి 7 గంటల వరకూ రహదారుల్లో కర్ఫ్యూ వాతావరణం కనిపిస్తోంది. నిత్యం పలువురు చిరు వ్యాపారులు సొంత గ్రామాల నుంచి వివిధ వ్యాపారాల కోసం మండల, మున్సిపల్ కేంద్రాలు, నగరాలకు రాకపోకలు సాగిస్తుంటారు. సైకిళ్లు, మోటారు వాహనాలపై రావాల్సి వస్తుండడంతో ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. మంచు ధాటికి ద్విచక్ర, పెద్ద వాహనాలు నడపటం డ్రైవర్లకు కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో పొగమంచు వల్ల తరచూ ప్రమాదాలు సంభవిసున్నాయి. ముఖ్యంగా పెద్దాపురం వైపు నుండి రాజానగరం వెళ్లే ఎడిబి రోడ్డు, కాకినాడ రూరల్ అచ్చంపేట నుండి బీచ్ కు వెళ్లే రహదారులపై ఎక్కువగా పలు సందర్భాల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

పెరుగుతున్న చలి

వాతావరణంలో వేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. పగటిపూట ఉష్ణోగ్రతలు 27 నుంచి 28 డిగ్రీలు వరకూ నమోదవుతుండగా రాత్రి వేళల్లో మాత్రం 20 నుంచి 19 డిగ్రీలకు పడిపోతున్నాయి. దీంతో ప్రజలు గజగజ వణుకుతున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి క్రమంగా పెరుగుతున్న చలి తీవ్రత ఉదయం 8 గంటలు దాటినా తగ్గడం లేదు. ఈ చలి తీవ్రత రాబోవు రోజుల్లో మరింతగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందంటున్నారు.

స్వెట్టర్లకు పెరిగిన గిరాకీ

చలి తీవ్రత అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో స్వెట్టర్లకు భారీగా డిమాండ్ పెరుగుతోంది. జిల్లాలో కాకినాడ నగరంతో బాటు మున్సిపల్ కేంద్రాల్లో భారీగా స్వెట్టర్ల అమ్మకందార్లు పెద్ద సంఖ్యలో దుకాణాలను నెలకొల్పి వ్యాపారాలు సాగిస్తున్నారు. చలి తీవ్రతను దష్టిలో ఉంచుకుని పలువురు వాటి కొనుగోలుకు క్యూ కడుతున్నారు.

వెంటాడుతున్న వ్యాధుల భయం

ప్రస్తుతం కరోనా కేసులపై అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ చలిలో వ్యాధులతో బాధపడేవారు జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అని వైద్యులు చెబుతున్నారు. చలి వల్ల ఊపిరితిత్తులు కొంత ఆయాసానికి గురవుతాయి. చర్మం పగుళ్లు బారడం ఆరంభమవుతుంది. మిగతావారితో పోలిస్తే చలికాలం పసికందులు, వద్ధులకే సమస్యలెక్కువ. ఈ కాలం వీళ్లల్లో రెసిస్టెన్స్ లోపించి ఊపిరితిత్తుల సామర్థ్యం తగ్గుతుంది. దగ్గుతో కఫాన్ని బయటికి తెప్పించే శక్తి లేకపోవటం వల్ల ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్ ఎక్కువవవుతుంది. వృద్ధుల్లో ప్రత్యేకించి ఆర్థరైటిస్ ఉంటే ఎముకలు మరింత బిగుసుకుపోయే ప్రమాదం ఉంది. కదలికలు తగ్గి కొన్నిసార్లు పట్టు తప్పి పడిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. పసికందులను చలిగాలి సోకకుండా వెచ్చగా ఉంచాలి. స్వెటర్లు, మెత్తని రగ్గులు వాడాలి. చలికాలంలోనే గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగానే ఉంటాయి. ఉష్ణోగ్రత పడిపోయినప్పుడు రక్తనాళాలు మూసుకుపోయి, రక్తాన్ని శరీర భాగాలకు పంపిణీ చేయడం గుండెకు కష్టమవుతుంది. ఈ స్థితిలో గుండె రక్తాన్ని పంపిణీ చేయడానికి ఎక్కువగా శ్రమిస్తుంది. దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది. ప్రత్యేకించి వృద్ధుల్లో సిస్టాలిక్, డయాస్టాలిక్ రక్తపోట్లు రెండూ పెరుగుతాయి. ఆస్తమా వ్యాధిగ్రస్తులై ఉంటే వారిలో చల్లగాలి వల్ల శ్వాసనాళాలు కుంచించుకుపోతాయి.

తాండవపై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశకి-కోటనందూరు

కోటనందూరులో తాండవ నదిపై రూ.10 కోట్లతో హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శుక్రవారం రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా శంకుస్థాపన చేశారు. 40 ఏళ్ల క్రితం నిర్మించిన బ్రిడ్జి మరమ్మతులకు గురై, ఎత్తు తగ్గిపోవడంతో అధిక వర్షాల సమయాల్లో బ్రిడ్జి పైనుంచి నీరు ప్రవహిస్తోంది. దీనితో కాకినాడ, అనకాపల్లి జిల్లాలకు చెందిన 44 గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని ఎంపిపి లగుడు శ్రీనివాస్, తుని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వెలగా వెంకటకృష్ణాజీ స్థానిక సర్పంచ్ గరిసింగు శివలక్ష్మి దొరబాబు మంత్రి రాజా దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. 7/8 కిలోమీటర్ల బ్రిడ్జి నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రాజా మాట్లాడుతూ చంద్రబాబు పరిపాలనలో వెయ్యలేని ప్రధాన రహదారులకు అన్నింటికీ సిసి రోడ్లు, తారు రోడ్లు రూ.కోట్లాది నిధులతో నిర్మించినట్టు చెప్పారు. నదీ ప్రవాహాలపై, జగన్నాథపురంలో చెరువు గట్టు పైన, తాటిపాక ఎస్ఆర్.పేట గ్రామాల మధ్య పంట కాలువపై బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టామన్నారు. సిఎం వైఎస్.జగన్ చేస్తున్న అభివృద్ధిని చేసి, మంచి చేస్తేనే ఓటేయండని మంత్రి రాజా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో లాలం బాబ్జి, గొర్ల రామచంద్రరావు, నల్లమిల్లి గోవిందు, కొరుప్రోలు కృష్ణ, బంటుపల్లి గంగాధర్, లంక ప్రసాద్, సుర్ల రాజు, లంక ప్రసాద్, బంటుపల్లి వెంకటేశ్వరరావు, జగటాల వీరబాబు, జగటాల కోట సత్తిబాబు, దొడ్డ బాబ్జి, మల్లంపల్లి ప్రకాష్ పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె ఉధృతం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

సమగ్ర శిక్షాభియాన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె కాకినాడలో మూడో రోజుకి చేరుకుంది. ఇంద్రపాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. పాదయాత్ర సందర్భంగా జగన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ రెగ్యులర్ చేస్తానన్న హామీని అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, 4 నెలల పెండింగ్ వేతనాలు తక్షణం చెల్లించాలని, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని నినాదాలు చేశారు. మానవహారం సందర్భంగా పోలీసులు నిరోధించే ప్రయత్నం చేయగా పోలీసులు, ఉద్యోగులు మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ కలుగజేసుకొని శాంతియుతంగా సమ్మె చేస్తున్న వారిని రెచ్చగొట్టేందుకు ప్రయత్నించవద్దని పోలీసులకు హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వంతో న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాజ్యాంగం ప్రకారం పోరాడుతున్న సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని విడనాడాలని, తక్షణం ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో సిఐటియు అనుబంధ సంఘాలను, అఖిలపక్ష కార్మిక సంఘాలను కలిపి సమ్మె ఉద్యమాన్ని ఉధతం చేస్తామని హెచ్చరించారు. సమ్మె శిబిరానికి ఎపి అంగన్వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రవతి, యుటిఫ్ నగర నాయకులు రమణ, ధర్మరాజు, మహేష్, రవి శ్రీనివాస్, ఎంఇఒల సంఘం నాయకులు పి.కృష్ణవేణి, ఎన్.గణేష్ బాబు, కె.వెంకటేశ్వరరావు, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జల్లూరి వెంకటేశ్వరులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు ఎం.చంటిబాబు, ఎ.లోవరాజు, నారాయణ, గంగాధర్, నాగమణి, సుబ్రమణ్యం, తారక్ పాల్గొన్నారు.

ఉద్యోగుల మానవహారం

గ్యాస్ సిలిండర్లపై అదనపు సొమ్ముపై చర్యలు

ప్రజాశక్తి-కాకినాడ

ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్, సిలిండర్‌పై అదనంగా సొమ్ములు వసూలు చేసే ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుంటామనిజిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ హెచ్చరించారు. ఎల్‌పిజి గ్యాస్ ఏజెన్సీలు, గ్యాస్ కనెక్షన్, సిలిండర్ల డెలివరీలో లబ్ధిదారుల నుంచి అదనపు సొమ్ము వసులు చేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి జిల్లాలోని వివిధ గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్లతో జెసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద నిరుపేద కుటుంబాల మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్, సిలిండర్, స్టవ్, రెగ్యులేటర్ అందిస్తోందన్నారు. సంవత్సరానికి 12 సిలిండర్లు రాయితీపై రూ.300కు ఇస్తోందన్నారు. కాకినాడ జిల్లాలో ఈ పథకం కింద ఇప్పటివరకు సుమారుగా 32 వేల మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇచ్చినట్టు చెప్పారు. ఈ గ్యాస్ కనెక్షన్ అందజేసే ఏజెన్సీలు లబ్ధిదారుల నుంచి ఎటువంటి అదనపు సొమ్ము వసూలు చేయడానికి వీల్లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా లబ్ధిదారుల నుంచి అదనపు సొమ్ము వసూలు చేసే ఏజెన్సీల లైసెన్స్ రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఇంటింటికీ గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసే డెలివరీ బాయ్స్‌పై గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. గ్యాస్ ఏజెన్సీలు తమ గోదాము నుంచి ప్రతిరోజు పంపిణీ చేసే గ్యాస్ సిలిండర్ల వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి యంవి.ప్రసాద్, ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీల అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.సాయిప్రసాద్, శ్రీఏజెన్సీ కాకినాడ ఎల్.కస్తూరి, గాయత్రీ ఏజెన్సీ పెద్దాపురం వైఎస్వీ.రమణ, వెంకటరమణ గ్యాస్ ఏజెన్సీ ఎ.నరసింహ, అరుణాచల శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ కరప బి.ద్రౌపదీదేవి, పౌరసరఫరాల శాఖ సిబ్బంది విజయ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి ఇలక్కియ

అంగన్‌వాడీలతో దద్దరిల్లిన రోడ్లు

తమ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా అంగన్‌వాడీల సమ్మె శుక్రవారం నాటికి 11వ రోజుకి చేరింది. జిల్లావ్యాప్తంగా రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టారు.

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, యంత్రాంగం

కాకినాడ ఇంద్రపాలెం లాకుల వద్ద రాస్తారోకో నిర్వహించారు. సామర్లకోట- కాకినాడ మెయిన్ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి రమణమ్మ, నాయకులు జ్యోతి, నీరజ, విజయ పాల్గొన్నారు. సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యాన ఇంద్రపాలెం లాకుల వద్ద అంగన్‌వాడీలకు మద్దతుగా ధర్నా చేశారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు మాట్లాడారు. జిల్లా నాయకులు మల్లాడి భైరవస్వామి, బంగారు సత్యనారాయణ, కె.నరసింహ, శ్రీపాదం సత్తిబాబు, బొడ్డు సత్యనారాయణమూర్తి, పాలెపు అర్జునరావు పాల్గొన్నారు.

కిర్లంపూడి ప్రధాన కూడలి వద్ద రాస్తారోకో చేసి రహదారిపై బైఠాయించారు. ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సిహెచ్.రత్నం, సిఐటియు నాయకుడు టి.జీవ, పి.సావిత్రి, షేక్ పరివిన్, జి.రత్నం, పి.మంగాయమ్మ, పి.ప్రభావతి, హసీనా బేగం పాల్గొన్నారు.

కరప తహశీల్దారు కార్యాలయం వద్ద సమ్మె శిబిరం నుంచి స్థానిక గ్రామపంచాయతీ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బజార్ సెంటర్‌లో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ప్రాజెక్టు నాయకురాలు పి.వీరవేణి మాట్లాడారు. ఎస్.వరలక్ష్మి, ఎస్ఎస్.కుమారి, దైవ కుమారి, ఆశారత్నం, కల్పలత, సత్యమాధవి. ఎం.భవాని, నారాయణమ్మ, జ్యోతి, కల్పలత, పి.లక్ష్మి, ఎ.దేవి, బి.మనోజ, లక్ష్మి, సాయి దుర్గ, బి.భవాని పాల్గొన్నారు.

తాళ్లరేవు తహశీల్దారు కార్యాలయం ఎదురుగా రోడ్డుపై బైఠాయించారు. ప్రజా సంఘాల నాయకులు అంగన్వాడీలకు మద్దతుగా నిలిచారు. పి.ఆదిలక్ష్మి మాట్లాడారు. ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, అత్తిలి బాబూరావు, ఎం.తణుకు రాజు, విప్పర్తి శ్రీనివాస్, ఉంగరాల వెంకటేశ్వరరావు వారికి మద్దతు తెలిపారు. కె.ఉష, అరుణ, శ్రీదేవి, పార్వతి, నిర్మల, సత్య పాల్గొన్నారు.

పిఠాపురం : పుర వీధులు, మెయిన్ రోడ్లపై భిక్షాటన చేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద రాస్తారోకో నిర్వహించారు. డి.పద్మ, సిఐటియు నాయకులు కె.చిన్న మాట్లాడారు. ప్రజా సంఘాల నాయకులు కె.విశ్వనాథం, జి.వీరబాబు, సూర్యనారాయణ, కోనేటి రాజు, వెంకటలక్ష్మి, ఝాన్సీ మద్దతు తెలిపారు. డి.తులసీదేవి, అమల, వెంకటలక్ష్మి, విజయశాంతి, ప్రజావాణి, నళిని, భవాని పాల్గొన్నారు.

కాజులూరు పంచాయతీ కార్యాలయం వద్ద అంగన్వాడీలు ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. మానవహారం నిర్వహించారు. హైస్కూల్ సెంటర్ వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ప్రజా సంఘాల నాయకులు అంగన్వాడీలకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా టి.వరలక్ష్మి మాట్లాడారు. హనుమావతి, అన్నవరం, వివిఎస్.నాగమ్మ, ఎన్.అరుణ, రామలక్ష్మి, నాగరత్నం, కె.భవాని, వై.మంగాదేవి, ఒ.సత్యవేణి పాల్గొన్నారు.

పెద్దాపురం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ వ్యాఖ్యలకు నిరసనగా అంగన్వాడీలు పాత బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. మున్సిపల్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్, వినాయకుని గుడి సెంటర్, డైలీ మార్కెట్ సెంటర్, రాజు గారి వీధి మీదుగా పాత బస్టాండ్ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.బేబీ, ఎస్తేరు రాణి, నాగమణి, అమల, ఫాతిమా, టిఎల్.పద్మావతి, కాలే దేవి, జె.సూర్యకుమారి, జ్యోతి, లోవతల్లి, వసంత కుమారి, వెంకటలక్ష్మి, నాగమణి, స్నేహలత, సావిత్రి, రత్నం, లక్ష్మి పాల్గొన్నారు. సమ్మెకు సిఐటియు నేతలు సిరపరపు శ్రీనివాస్, చింతల సత్యనారాయణ, వడ్డి సత్యనారాయణ, దారపురెడ్డి కృష్ణ, డి.క్రాంతి కుమార్, డి.నారాయణ, డి.నాగ విష్ణు మద్దతు తెలిపారు.

కోటనందూరు తహశీల్దారు కార్యాలయం వద్ద సమ్మెకు సిఐటియు మండల కార్యదర్శి ఎస్‌కె.పద్మ మద్దతు తెలిపారు. రవణమ్మ, పద్మ, లీల, శ్రీదేవి, నాగమణి, జగతి, లక్ష్మి, నూకరత్నం, సురలక్ష్మి, వెంకటలక్ష్మి, సత్యవతి పాల్గొన్నారు.

ఏలేశ్వరం తహశీల్దారు కార్యాలయం వద్ద రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. సహకార ఉద్యోగుల సంఘం నేత కడగల ఆదినారాయణ మద్దతు తెలిపారు. కాకరపల్లి సునీత, ఎన్.అమలావతి, పి.గంగాభవాని, కె.బంగారు పాప, పి.నూకరత్నం, బి.ప్రభావతి, జె.రాణి, సిహెచ్.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

కాకినాడ ఇంద్రపాలెంలో బైఠాయించిన అంగన్‌వాడీలు

పిఠాపురంలో భిక్షాటనతో నిరసన

కాజులూరులో ఒంటికాలిపై నిరసన

అంగన్‌వాడీలకు ప్రజాసంఘాల మద్దతు

తాళ్లరేవు తమ డిమాండ్ల పరిష్కారానికి ఉద్యమించిన అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుంటే ఐక్య ఉద్యమానికి దిగుతామని పలు ప్రజా సంఘాల నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తాళ్లరేవులోని ప్రజాసంఘాల కార్యాలయంలో ప్రజా సంఘాల మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు అధ్యక్షతన అంగన్వాడీలకు మద్దతుగా ప్రజా సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం.తణుకు రాజు, డి.అదృష్టదీపుడు, కెవిపిఎస్ నాయకులు వి.శ్రీనివాస్, పి.గోపాలకృష్ణ, మహిళా సంఘం నాయకులు వై.అప్పయ్యమ్మ, పి.సునీత, విశ్వజన కళామండలి నాయకులు వడ్డి ఏడుకొండలు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్.నాగలక్ష్మి, పి.అనంత, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు అత్తిలి బాబూరావు, రామకృష్ణ, ఎలిపే నాగేశ్వరరావు, కౌలు రైతు సంఘం నాయకులు చల్లా సంతోష్ కుమార్, పాలెపు ఈశ్వరరావు, డ్వాక్రా సిఎఫ్‌ల సంఘం నాయకులు ఈశ్వరీబాయి, దుర్గ, వడ్రంగి మేస్త్రీల సంఘం నాయకుడు జగతాని సత్తిబాబు, సూర్యనారాయణ మాట్లాడారు.

తాళ్లరేవులో రౌండ్ టేబుల్ సమావేశంలో నేతలు

25న స్పందన కార్యక్రమం రద్దు

ప్రజాశక్తి-కాకినాడ

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం జిల్లా స్థాయిలో కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం రద్దు చేసినట్టు కలెక్టర్ కృతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న క్రిస్మస్ పండుగ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు తెలిపారు. అర్జీదారులు, అధికారులు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ సూచించారు. తిరిగి స్పందనపై మళ్లీ సమాచారం ఇస్తామన్నారు.

కార్టూ'నిజం'



'సిట్టింగ్'లకు టిక్కెట్లు లేవట...
'ఫిట్టింగ్'లు పెట్టేవారికేలా ఉంది గురూ..!!

రికార్డులు పరిశీలిస్తున్న అధికారి శ్రీవల్లి

వికలాంగుల పట్ల ప్రేమతో మెలగాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

వికలాంగుల పట్ల అందరూ మానవతా దృష్టితో మెలగాలని జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ (డిపిఒ) రాజమండ్రి పి.శ్రీవల్లి అన్నారు. పులిమేరులోని శాంతివర్ధన వికలాంగుల పాఠశాలను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఆహార సదుపాయాలు, క్లాస్ రూములు, హాస్టల్ సదుపాయాలు పరిశీలించారు. విద్యార్థులతో సదుపాయాలపై మాట్లాడారు. పిల్లల యోగక్షేమాలు, విద్యాబోధనపై ప్రిన్సిపాల్ సత్యవేణిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్వహణపై పాఠశాల సెక్రెటరీ రాయవరపు వీరబాబును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని రికార్డులు పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి మెంబర్స్ డి.నాగేశ్వరరావు, అనంతలక్ష్మి, లీగల్ కం ప్రొబేషన్ ఆఫీసర్ ఎం.సుధాకర్, సోషల్ వర్కర్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం, సామర్లకోట రూరల్

పెద్దాపురం ఆర్‌బి.కొత్తూరులోని జెడ్‌పి హైస్కూల్లో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల్లో 290 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి దవులూరి దొరబాబు పంపిణీ చేశారు. హెచ్ఎం నిత్యానందం అధ్యక్షతన జరిగిన ఈ పంపిణీ సభలో దొరబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న అట్టడుగు, పేద వర్గాల పిల్లలకు ఉత్తమ విద్యా బోధనలో భాగంగా ప్రభుత్వం ఈ ట్యాబ్‌లు పంపిణీ చేస్తోందన్నారు. ఈ ట్యాబ్ లను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి ఉన్నత విద్యా లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు ప్రభాకర శర్మ, విఆర్‌కె.చౌదరి, జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిర్యాల రాజా, సర్పంచ్ అడ్డాల మరియమ్మ, ఎంపిటిసి కాదా నాగలక్ష్మి, శ్రీనివాస్ యాదవ్, గోలి రామారావు, వల్లూరి కిట్టయ్య చౌదరి పాల్గొన్నారు. సామర్లకోట జెడ్‌పి పాఠశాలలో హెచ్ఎం యు.మీనా మాధురి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో దవులూరి దొరబాబు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పుల్లయ్య, కౌన్సిలర్లు పాలికి కుసుమ చంటిబాబు, పిట్టా సత్యనారాయణ, జట్ల మోహన్, మద్రి శేషారావు, సేపేని సురేష్, సల్లూరి కల్యాణ్, నూతలపాటి అప్పలకొండ, ఐఇ.జీవన్ కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ ఫలాల బోర్డు ప్రారంభం

ప్రజాశక్తి - తాళ్లరేవు

పటవలలో అభివృద్ధి సంక్షేమ ఫలాల ప్రదర్శన బోర్డును శుక్రవారం ఎంపిపి రాయుడు సునీత గంగాధర్ ప్రారంభించారు. రాష్ట్రానికి సంక్షేమం, అభివృద్ధి కావాలంటే జగననే మళ్లీ రావాలని ఎంపిపి సునీత అన్నారు. సర్పంచ్ పినపోతు కామేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైసిపి మండల ప్రధాన కార్యదర్శి గంగాధర్ మాట్లాడారు. కాలా వెంకటరమణ, కొప్పిశెట్టి వెంకట్, కొటికలపూడి చంద్రశేఖర్, తణుకు సత్తిబాబు పాల్గొన్నారు.


పాల్గొన్న ఎంపిపి సునీత, నాయకులు

నేరాలు ఘోరాలు

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

టీ తాగి వస్తానని చెప్పి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం మండలంలోని బొబ్బర్లంక గ్రామానికి చెందిన దేవర సూర్యనారాయణ ఈనెల 17 న టీ తాగి వస్తానని చెప్పి బయటకు వెళ్లి సాయంత్రం అయినప్పటికీ ఇంటికి తిరిగి రాలేదు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాలు బంధువుల ఇంటివద్ద వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాకపోవడంతో అతని భార్య కాంతమ్మ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు

విగ్రహ ధ్వంసం కేసులో జైలు

ప్రజాశక్తి-కాకినాడ

ఆంజనేయ స్వామి విగ్రహంపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కేసులో ముద్దాయికి 18 నెలల జైలుశిక్ష విధిస్తూ కాకినాడ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్ట్ న్యాయమూర్తి శుక్రవారం తీర్పు వెల్లడించారు. 2022 డిసెంబర్‌లో కాకినా అచ్యుతాపురం రైల్వేగేటు దగ్గర శ్రీకష్ణ మందిరానికి చేర్చి ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహానికి పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఆలయ ఇఒ ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టి కురాకుల శ్రీనివాసును అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. నేరం రుజువు కావడంతో అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె.వెంకటేశ్వరరావు శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పునిచ్చారన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో రూ.30 లక్షల జరిమానాలు

ప్రజాశక్తి- తాళ్లరేవు

కోరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా 450 కేసులకు రూ.30 లక్షల జరిమానా వసూలు చేసి కోరంగి పోలీసులు రికార్డు సృష్టించారు. ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల మేరకు కోరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండు నెలల్లో 400 పైగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఇప్పటివరకు రూ.30 లక్షల జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు. జాతీయ రహదారి 216 పోలీస్ స్టేషన్ పరిధిలో అటు యానాం నుంచి కాకినాడ వరకు వరకు తరచుగా ప్రమాదాల్లో అనేకమంది మృత్యువాత పడటంతో పాటు, ఎంతోమంది తీవ్ర గాయాలు పాలవుతున్నారు. కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలో మద్యం ధరలు తక్కువగా ఉండంతో జిల్లా నలుమూలల నుంచి మందుబాబులు యానాం వచ్చి మద్యం సేవిస్తుంటారు. అతిగా మద్యం సేవించి ఆ మద్యం మత్తులో వాహనాలు నడపడం కారణంగా అధిక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ కారణంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలన్న ఎస్పి ఆదేశాల మేరకు కోరంగి ఎస్ఐ రవికుమార్ నేతృత్వంలో రెండు నెలలుగా విస్తతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో 450 పైగా కేసులు నమోదయ్యాయి.

పట్టుబడ్డ సబ్ ఇంజనీర్

ఎసిబికి చిక్కిన విద్యుత్ ఇంజినీర్

ప్రజాశక్తి-మండపేట

మండపేటకు చెందిన రైతుకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ మంజూరు చేసేందుకు విద్యుత్ శాఖ సబ్ ఇంజనీరు దుర్గాప్రసాద్ రూ.70 వేలు లంచం తీసుకుంటూ శుక్రవారం ఎసిబి అధికారులకు పట్టుబడ్డార. దీనికి సంబంధించిన విషయాలను ఎసిబి ఎఎస్పి సిహెచ్.సౌజన్య విలేకరులకు వివరించారు. కడియం మండలం దుళ్ల గ్రామానికి చెందిన రైతు ముళ్లపూడి శ్రీనివాస్, మండపేట పట్టణానికి చెందిన తన మామ రైతు గోపాలకృష్ణ, మరో రైతు రఘుల తరపున వ్యవసాయ విద్యుత్ కనెక్షను కోసం డిశంబరు 2వ తేదీన దరఖాస్తు చేసుకున్నారు. రెండు విద్యుత్ మోటర్లు ప్రొసెస్ చేసి మోటార్లు బిగించేందుకు రూ.61,292 ఖర్చవుతుందన్నారు. ఎస్టిమేషన్ ఇచ్చేందుకే రూ.70వేలు లంచం అడగడంతో రాజమహేంద్రవరంలోని తమ ఎసిబి కార్యాలయాన్ని ఆశ్రయించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఫిర్యాదు దారు శ్రీనివాస్ రూ.70వేలు లంచం ఇవ్వగా వెంటనే దాడి నిర్వహించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సబ్ ఇంజనీరు దుర్గాప్రసాద్ ఏడాదిన్నర క్రితం పిఠాపురం మన్సిపాలిటిలో లైన్‌మెన్‌గా పనిచేసి పదోన్నతిపై వచ్చినట్లు తెలిపారు. ఈదాడిలో ఎసిబి ఎఎస్పి సౌజన్య, సిఐలు డి.వాసుకృష్ణ, ఎడి.శ్రీనివాసరావు, వైసతీష్, ఎస్ఐ విల్సన్ పాల్గొన్నారు.

5 నుంచి మనో వైజ్ఞానిక సదస్సు

ప్రజాశక్తి-కాకినాడ

జనవరి 5, 6, 7 తేదీల్లో రాజమహేంద్రవరంలో 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో తెలుగు భాషా మనోవిజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్టు సదస్సు అదనపు సంచాలకులు డాక్టర్ వింజరపు జనార్ధనం ఒక ఒక ప్రకటనలో తెలిపారు. మనో వైజ్ఞానికులు తమ పరిశోధనా పత్రాలను ఈ నెల 24లోపు 8374232579 నెంబర్‌క వాట్సాప్ ద్వారా పంపించాలని సూచించారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ సారథ్యంలో నిర్వహిస్తున్న సదస్సుకు మనో వైజ్ఞానికులు అందరూ హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

వైసిపి ప్రధాన కార్యదర్శిగా రత్నకుమారి

ప్రజాశక్తి- తాళ్లరేవు

వైసిపి అంబేద్కర్ కోనసీమ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా కోరంగి ఎంపిటిసి పోతుల రత్నకుమారి నియమితులయ్యారు. పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలక కార్యకర్తగా పని చేస్తున్న తనను ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ గుర్తించి నియమించడంపై ఆమె కృతజ్ఞత తెలిపారు. సిఎం జగన్, జిల్లా అధ్యక్షులు బాల ముని కుమారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా రామానుజన్ జయంతి

ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పలుచోట్ల శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

సామర్లకోట రూరల్ బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్లో హెచ్ఎం ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. రామానుజన్ జీవిత విశేషాలు, నిజ జీవితంలో గణితం ప్రాముఖ్యతను వివరించారు. గణిత క్లబ్ ఆధ్వర్యంలో గణిత రంగోలి, రామానుజన్ శోభా యాత్ర, గణిత క్విజ్, మాథ్స్ టాలెంట్ హంట్, గణిత నృత్యాలు, గణిత శాస్త్రవేత్తల వేషధారణ, గణిత ప్రతిజ్ఞ తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. విజేతలకు రామానుజన్ మెడల్స్, గణిత పుస్తకాలు, సర్టిఫికెట్స్‌ను ఎంఇఒ పి.పుల్లయ్య,పేరెంట్స్ కమిటీ చైర్మన్ చంద లాడ శ్రీనివాసరావు, అందించారు. గణిత టీచర్లు కె.అరుణ, డివిఆర్ఎస్.వల్లి, ఎ.శ్రీవల్లి, వి.రాజు, ఎఎల్.వి.కుమారి, కెవి.వి.సత్య నారాయణ, కె.శ్రీనివాస్, జి.శంకరం పాల్గొన్నారు. **పెద్దాపురం** మండలం జె.తిమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణితానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులు, నమూనాలు, పజిల్స్ ప్రదర్శన నిర్వహించారు. హెచ్ఎం వర్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దత్తు,కుమార్,లక్ష్మీ లలిత, దుర్గాప్రసాద్, శ్రీలలిత, మహాలక్ష్మి, జగ్గారావు, శివన్నారాయణ పాల్గొన్నారు. **గండేపల్లి** ఆదిత్య క్యాంపస్‌లోని పలు కళాశాలల్లో వ్యాస రచన, ఉపన్యాసం, మ్యాథమెటిక్స్ ఛాలెంజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ మాట్లాడారు. కళాశాల భవనానికి రామానుజన్ భవనంగా పేరు పెట్టామని చెప్పారు. హెచ్‌బిఎస్ విభాగాధిపతి డాక్టర్ బి.జ్యోతి డీన్ డాక్టర్ రవికుమార్, గ్రంథాలయ అధికారి కె.అశోక్ కుమార్, కె.వెంకట రమణ, ఎస్.రమాశ్రీ, ప్రిన్సిపల్ డోలా సంజయ్, కె.రవిశంకర్, డి.సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ విలాస్ అనిల్ చవాన్ పాల్గొన్నారు. **కరప** గురజనాపల్లి హైస్కూల్లో రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్ఎం ఎ.సాయి మోహన్, ఉపాధ్యాయుడు టి.వేణుగోపాల్, పి.శ్రీనివాస్, ఐ.ప్రసాదరావు, వివి.రమణమూర్తి, వి.శోభాకర్, జి.అర్జున్ రావు, మాణిక్యాంబ, ప్రభారాణి, లక్ష్మి, పద్మావతి, చంద్రావతి పాల్గొన్నారు.

గండేపల్లిలో..

సామర్లకోటలో..

ప్రజారోగ్యంతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం

ప్రజాశక్తి-కాకినాడ

పారిశుధ్య కార్మికులు ప్రజారోగ్య పరిరక్షణతోపాటు వ్యక్తిగత ఆరోగ్యంపైనా శ్రద్ధ తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగనరసింహారావు సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ప్రజారోగ్య విభాగంతో సమీక్షించారు. నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్స్‌పెక్టర్లు, వర్కర్స్‌యూనియన్ ప్రతినిధులు, నగరంలోని 14 సర్కిల్స్ నుంచి కార్మికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న సుమారు వెయ్యి మంది పారిశుధ్య కార్మికులకు సంబంధించి పిఎఫ్, ఇఎస్ఐ, సరెండర్ లీవ్ వంటి ప్రయోజనాలు, కారుణ్య నియామకాలు, ఆరోగ్య బీమా తదితర అన్ని అంశాలను పరిష్కరించేందుకు సంసిద్ధంగా ఉన్నామన్నారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజారోగ్య పరిరక్షణలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ఈ విషయంలో ఏ మాత్రం అలసత్వం వహించకుండా మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నారు. తరచూ వీరికి ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో డిఇ లోవరాజు, శానిటరీ సూపర్‌వైజర్లు జిలానీ, రాంబాబు, కార్మిక ప్రతినిధులు పలివెల వీరబాబు, తోకల ప్రసాద్ పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న కమిషనర్ నాగ నరసింహారావు

పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు శుక్రవారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వడ్లమూరులోని జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం వి.గిరిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వినియోగదారుల సంఘం అధ్యక్షుడు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం వినియోగదారుల పత్రంపై ప్రమాణం చేయించారు. టి.కృష్ణవేణి, యు.సంధ్యారాణి, జివి.రమణ, డి.జానకిరామయ్య, జివివి.శేష్ కుమార్, బి.రమాదేవి, సిహెచ్.రాజేశ్వరి, ఐ.రవికుమార్ పాల్గొన్నారు.

ఇమాక్యులేట్ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్

సత్యనారాయణపురం శివారున గల మేరీ ఇమ్మాక్యులేట్ హైస్కూల్ ఆవరణలో శుక్రవారం క్రిస్‌మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు క్రీస్తు జన్మదినంపై ప్రత్యేక నృత్య ప్రదర్శన, ప్రత్యేక నాటికలను నిర్వహించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ డైసీ, హెచ్ఎం సిస్టర్ జాయిస్ కేక్ కట్ చేశారు. పేదలకు వస్త్ర దానం, అన్నదానం నిర్వహించారు. విద్యార్థులను తరలించే ఆటో డ్రైవర్లకు ప్రత్యేక బహుమతులను అందజేశారు.

లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ల పంపిణీ

ప్రజాశక్తి -కరప

సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అన్నారు. కరపలో శుక్రవారం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎంపిపి పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు, జెడ్‌పిటిసి యాళ్ల సుబ్బారావు, చింతా ఈశ్వరరావు, సర్పంచ్ సాదే అశాజ్యోతి లోహిదాసు, వైస్ ఎంపిపి పాట్నీడి సత్య భీమేశ్వరరావు, ఎంపిటిసి మద్దూరి గంగా భవాని భాస్కరరావు, ఉప సర్పంచ్ భోగిరెడ్డి సూర్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పలువురు బాధితులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజురైన చెక్కులను శుక్రవారం హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అందజేశారు. పెద్దాపురం, సామర్లకోట ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు సుమారు రూ.6 లక్షల విలువైన చెక్కులను దొరబాబు అందజేశారు. పిట్టా సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రతినెలా మెప్మా అర్బన్ మార్కెట్

ప్రజాశక్తి-పిఠాపురం

ప్రతినెల మెప్మా అర్బన్ మార్కెట్ నిర్వహిస్తామని సిటీ మిషన్ మేనేజర్ కె.వెంకట లక్ష్మి తెలిపారు. మెప్మా, పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అర్బన్ మార్కెట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట లక్ష్మి మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన ఆహార ఉత్పత్తులు, సబ్బులు, సెంట్లు, ఫినాయిల్, వస్త్రాలు, వన్ గ్రామ్ గోల్డ్ వస్తువులు, మట్టి బొమ్మలు, డెకరేషన్ సామాన్లు తదితర ఉత్పత్తులు స్టాల్స్ ఏర్పాటు చేసి కొనుగోలుదారులకు విక్రయించడంతో పాటు ప్రదర్శన కూడా ప్రతి నెలా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోహన్ కుమార్ పాల్గొన్నారు.

హుండీల ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

భీమేశ్వరునికి రూ.23.82 లక్షల ఆదాయం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

ఈ ఏడాది కార్తీక మాసంతో పాటు 62 రోజులకు భీమేశ్వర స్వామి వారికి హుండీల ద్వారా రూ.23,82,915 ఆదాయం సమకూ రినట్టు ఇఒ డి.నాగమల్లేశ్వరరావు చెప్పారు. శుక్రవారం ఆలయంలో హుండీల ఆదాయం లెక్కింపు కార్యక్రమం దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో చేపట్టారు.

పివి రావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-పిఠాపురం

మాల మహానాడు వ్యవస్థాపకుడు పివి.రావు 18వ వర్ధంతి సందర్భంగా పలువురు ఆయనకు శుక్రవారం గనంగా నివాళు లర్పించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా వెంకట్రావు అధ్యక్షతన స్థానిక సూర్య రాయ గ్రంథాలయంలో సంతాప సభ నిర్వహించారు. తొలుత పివి రావు చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు గుబ్బల రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బడుగు రవీంద్రబాబు, యడ్ల లక్ష్మీపతి రాజు, సర్పంచులు బోయి నాగేశ్వరరావు, దాట్ల సూరిబాబు, వరలక్ష్మి, వీరాస్వామి, రవి, సత్తిబాబు, అప్పన్న పాల్గొన్నారు.

మితాహారంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రోజూ క్రమబద్ధంగా వ్యాయామం, ఉపవాసాలు చేస్తూ మితాహారం తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జి.కృష్ణమోహన్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆకలి ఉన్నా లేకపోయినా అదేపనిగా ఏదో ఒకటి తింటూ ఉంటే అజీర్తితో పాటు ఆందోళన కలుగుతుందన్నారు. ఏకాగ్రత కూడా లోపిస్తుందన్నారు. మన పొట్టలో లక్షల సంఖ్యలో బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ లాంటి సూక్ష్మజీవులు ఉంటాయని అన్నారు. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తీసుకుంటే మంచి బ్యాక్టీరియా వద్ధి చెంది రోగ నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. మానసిక ఒత్తిడితో పాటు స్థూలకాయాన్ని నియంత్రించ వచ్చన్నారు. మంచి బ్యాక్టీరియా కోసం మజ్జిగ, పెరుగు, అరటి, యాపిల్ వంటివి తీసుకోవాలన్నారు. పురుగుమందు చల్లిన ఆహార పదార్థాలను, మద్యం ఎక్కువగా తీసుకుంటే మంచి బ్యాక్టీరియా చనిపోతుందని కృష్ణమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాఘవరావు పాల్గొన్నారు.

చంద్రబాబుకు అంతా అండగా నిలవాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

టిడిపి అధినేతకు చంద్రబాబుకు అందరూ అండగా నిలవాలని మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి దంపతులు కోరారు. స్థానిక వలసపాకలులో క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. యువగళం పాదయాత్రను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తాము ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఇంటింటికి మీ అనంతలక్ష్మి, మీ గ్రామానికి మీ అనంతలక్ష్మి, వస్తున్నా మీ ఆడపడుచుగా మీ ఇంటికి, బాదుడే బాదుడు, భవిష్యత్తుకు బాబు ష్యూరిటీ కార్యక్రమాలతో ప్రజలతో మమేకమయ్యామని చెప్పారు. మళ్లీ మనమందరం కలవాలి.. చంద్రన్నకు అండగా నిలవాలి అనే కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్లనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు, కాలా శ్రీను, బొజ్జ భవాని సాంబశివరావు, పలివెల గాయత్రి, మేడిశెట్టి ఏసు, గుత్తుల లక్ష్మి, పెమ్మాడి శ్రీను, పిల్లి విజయ్ గోపాల్, కోడి సీతారామయ్య, పెంకే వీరబాబు, గుబ్బల సత్తిబాబు, వీరగని వెంకటేశ్వరరావు, చల్మాజీ, పడమటి వీరబాబు, కొల్లుబోయిన అత్యుత్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధిగ్రస్తులకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

సర్పవరం జంక్షన్‌లో బసవరాజు సౌజన్యంతో వ్యాధిగ్రస్తులకు శుక్రవారం నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మికవేత్త వేదుల శ్రీరామశర్మ మాట్లాడుతూ మానవత్వం అంటే తోటి వారి కష్టాలను తన కష్టాలుగా, తోటి వారి ఆనందమే తన ఆనందంగా భావించే సుగుణమన్నారు. మానవత్వం ఉన్న వారు ఇతరుల శ్రేయస్సుని కోరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాజా, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

సహజ దంతాలను కాపాడుకోవాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

మనం తీసుకునే ఆహారం జీర్ణం కావాలంటే సహజ దంతాలను కాపాడుకోవాలని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ సువర్ణ రాజు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యాన నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సహజ దంతాలను కాపాడుకోవాలంటే ప్రతిరోజు రెండుసార్లు ఉదయం, రాత్రి పడుకోబోయే ముందు బ్రష్ చేయాలన్నారు. బ్రష్ కూడా నాలుగు నిమిషాలు తక్కువ కాకుండా చేయాలన్నారు. ఏదో మొక్కుబడిగా బ్రష్ చేస్తే దంతాలతో పాటు వాటి మధ్య పాచి పేరుకుపోయి దంతక్షయంతో పాటు చిగుళ్ల సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. గట్టిగా ఉండే బ్రష్‌లు కాక మెత్తగా ఉండే వాటిని వినియోగించాలన్నారు.

గర్భిణులకు పోషకాహారం పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

గర్భిణులు, బాలింతలు పోషక విలువల ఆహారం తీసుకోవడంతో పాటు ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్త వహించాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి కంటే వీరరాఘవరావు అన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయం సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామంలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని 20 మంది గర్భిణులు, బాలింతలకు ఆయన పోషకాహార సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ చల్లా రామాంజనేయులు, మహిళా పోలీసు వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

సరుకులు పంపిణీ చేస్తున్న నాయకులు

రాక్ సిరామిక్స్‌లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్

రాక్ సిరామిక్స్ పరిశ్రమలో రెండు రోజులు పాటు నిర్వహించే రక్తదాన శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అసోసియేషన్ నిర్వహించే ఈ శిబిరాన్ని సేల్స్ సహాయ ఉపాధ్యక్షులు కల్లోల్ కుమార్ ఘోష్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 300 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ శిబిరంలో హెడ్ హెచ్ఆర్, అడ్మిన్ టి.నీరజ్ కుమార్, జనరల్ మేనేజర్ సప్లై చైన్ మానెజ్మెంట్ రాజీందర్ సింగ్ మాన్, టైల్స్ హెడ్ వినోద పైక వాసుదేవ, శానిటరీ వేర్ హెడ్ పి.శివ రాఘవ రావు, ఇహెచ్ఎస్ మేనేజర్ బాలాజీ, పిఆర్ మేనేజర్ విజిఎస్.కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వైడి.రామారావు, డాక్టర్ పరాశర్, డాక్టర్ దుర్గారాజు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Known to all that applicant Dangudubiyyam Dharmaraju, S/o.Narasimha Murthy and Co-Applicants Dangudubiyyam Sridevi and Dangudubiyyam Neeharika have been sanctioned a Construction of Commercial Loan by Repco Home Finance ltd., Kakinada Branch. Property Located at All that the Piece and Parcel of immovable property admeasuring an extent of 514.91 sq yards site therein Under Construction RCC Stilt, Ground and First Floor building situated in S.No.119-11 of Sunkarapalem Village, Sunkarapalem Village Gram Panchayat, Tallarevu Mandal, and Tallarevu Sub Registrar, Kakinada District, State of Andhra Pradesh measured as under: **East :** 37'.2'' NH 216 Road, **West:** 43'.3'' Site belongs to Dangudubiyyam Niharika, **North :** 113'.7'' Joint Way, **South:** 116'.0'' Land belongs to Sunkara Kasi Eswaraprasad. Within the above boundaries extent of 514.91 square yards site therein Under Construction RCC Stilt, Ground and First Floor building with all kinds of easementary rights. is in favor of Dangudubiyyam Dharmaraju and Dangudubiyyam Sridevi proposed to mortgage the same in favour of Repco Home Finance ltd., Kakinada Branch to avail Construction of Commercial Loan of **Rs.40,21,240/-** anybody having intrest or claims over the property shall intimate to us with in 7 days from the date of this publication inwriting.

Sunkavilli Dorababu
Panel Advocate in Repco Home Finance ltd.,
Office : D.No:2-17D-6, Venkat Nagar, Kakinada.
Cell:9848369224

యానాం వార్తలు

కేక్ కట్ చేస్తున్న పాస్టర్ జగదీష్

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఫెర్రీ రోడ్‌లోని ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ, మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో శుక్రవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాస్టర్ జగదీష్ ముఖ్యఅతిథిగా పాల్గొని పిల్లలకు, సిబ్బందికి క్రీస్తు సందేశాన్ని వివరించారు. పాఠశాల ఇన్‌ఛార్జి కె.శ్రీనివాస్ మాట్లాడారు. అనంతరం పిల్లల సమక్షంలో ముఖ్య అతిథి జగదీష్ ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో సుశీల, మహేశ్వరి, ఉదయకుమారి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎఒ మునిస్వామి

25న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 25న రెండో విడతగా వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రారంభిస్తున్నట్లు ఆర్ఎఒ మునిస్వామి తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలను ప్రచారం చేసేందుకు దేశవ్యాప్తంగా ఈ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారన్నారు. రెండోసారి యానాంలో ప్రచారం చేసేందుకు ఆయా శాఖల అధికారులతో శుక్రవారం ఆర్ఎఒ సమావేశం ఏర్పాటు చేశారు. యాత్రకు సంబంధించి అధికారులు చేపట్టవలసిన ఏర్పాట్లపై వివరించారు.

గణిత నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

రీజెన్సీ పాఠశాలలో గణిత దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా స్థానిక మెట్టకూరు రీజెన్సీ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల హెచ్ఎం టివిఎస్ఎస్‌వి.ప్రసాదరావు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు గణిత నమూనాలను ప్రదర్శించి గణిత శాస్త్ర ప్రాధాన్యతను తెలియజేశారు. అనంతరం గణిత క్విజ్ పోటీల నిర్వహించి ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి చెక్కల వీరభద్రం, ఉపాధ్యాయులు వి.నాగేంద్ర కుమార్, బి.నాగి నూకిరెడ్డి, భాస్కరమణి, జి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన భారతి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కిర్లంపూడి

బూరుగుపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ సీనియర్స్ విభాగంలో విజ్ఞాన భారతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. పిపిఎస్.గణేష్, తోట జయ వర్షిని, ఎం.నిఖిల మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరికి జిల్లా కన్వీనర్ కె.కన్నబాబు సర్టిఫికెట్లను మెమెంటోలను అందజేశారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను విజ్ఞాన భారతి ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు కరస్పాండెంట్ బి.సూర్యనారాయణ అభినందించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులు

అన్నవరం ముక్కోటి ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారికి నిర్వహించే ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను దేవస్థానం ఇఒ కె.రామచంద్ర మోహన్ పరిశీలించారు. శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి ప్రధాన ఆలయం పరిసర ప్రాంతాల్లో ఉత్తర ద్వార దర్శనం గుండా స్వామివారి దర్శించుకుని తదుపరి వెళ్లే క్యూలైన్లను పరిశీలించారు. అధిక సంఖ్యలో జనం వస్తారని ఇబ్బందులు రాకుండా తూర్పు రాజగోపురం నుండి స్వామి వాణి దర్శించుకునే వరకు వచ్చిపోయే మార్గాలను పరిశీలించి కొన్ని సూచనలు చేశారు.

మహారాజశ్రీ కాకినాడ 1వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.P. No. 16/2019
Between :
1) పినపోతు గంగరాజు
2) పినపోతు శివశంకర్ ...పిటీషనర్లు
మరియు
చెక్కా భూలోకమ్మ మరియు 15 ఇతర్లు ..రెస్పాండెంట్లు
R13 : పెమ్మాడి సత్యవతి, W/o. నాగరాజు, డో.నెం. 44-17-47, నాగరాజు వీధి, పప్పుల మిల్లు దగ్గర, జగన్నాధపురం, కాకినాడ. ...13వ రెస్పాండెంట్
పై నెంబరు దావాలో పిటీషనర్స్ వారిని Insolventగా డిక్లేర్ చేయ్యమని దాఖలు చేసిన దావాలో మీకు ఎన్నిసార్లు కోర్టువారు నోటీసులు పంపించినప్పటికీ మీరు తీసుకునియుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం **ది. 11-01-2024వ తేదీకి** వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరయ్యి మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. లేని యెడల ఏమీ లేవని భావించి మీ పరోక్షమున తీర్మానించెదరు.
అద్దేపల్లి మురళీధర్
పిటీషనర్ తరపు అడ్వకేట్
ప్రతాప్ నగర్, కాకినాడ
కాకినాడ. ది.22-12-2023 సెల్: 9849170270